నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
6 ఏప్రిల్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు




ఎంతోమంది రాజకీయ ఉద్దండులతోపాటు రాష్ట్రానికి నాడు ఒక ముఖ్యమంత్రిని అందజేసిన పల్నాడు జిల్లాలో రాజకీయ చైతన్యవంతమైన నరసరావుపేట అసెంబ్లీ ఎన్నిక ఈసారి రసవత్తరంగా మారనుంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెదేపా అభ్యర్థి చదలవాడ అరవిందరావుపై విజయ సాధించారు. ఈసారి ఈ ఇద్దరే తిరిగి ఎన్నికల బరిలో నిలిచారు. పోరు ఆసక్తికరంగా సాగుతోంది.ఈ సారి వైకాపా అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి కి అసమ్మతి పోటు తల బొప్పి కట్టిస్తోంది. ఇది ఇలా ఉండగా. నరసరావుపేట కోటపై.20 ఏళ్లుగా తెదేపా జెండా ఎగరలేదు. ఈసారైనా గెలిచేందుకు తెదేపా నేతలు తహ తహ లాడుతున్నాయి.....

**నరసరావుపేట మేజర్ న్యూస్**

# నరసరావుపేటలో...
# ఎగిరే జెండా ఏది..!





## డాక్టర్ చదలవాడ వర్సెస్ డాక్టర్ గోపిరెడ్డి

2024 సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎవరి జెండా ఎగరనుంది. ఏ పార్టీ ఇక్కడ అధికారం చేపట్టనుంది. అనే చర్చలు నియోజకవర్గంలో విస్తృతంగా జరుగుతున్నాయి. గత 20 సంవత్సరాలుగా నరసరావుపేట గడ్డపై టిడిపి జెండా ఎగరలేదు. వరసగా రెండుసార్లు కాసు వెంకట కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి, వరుసగా రెండుసార్లు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వైసిపి నుంచి గెలుపొందారు. ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై అవినీతి ఆరోపణలు ఉన్నాయని ప్రచారం జరిగింది. ప్రత్యర్థి ఉమ్మడి కూటమి అభ్యర్థి డాక్టర్ కదలవాడ అరవింద్ బాబు 2019లో **మిగతా 2వ పేజీలో**

## హరిత విప్లవ సారథి జగ్జీవన్‌రామ్

- వందేళ్ల కిందటే సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి
- బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- వైభవంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవానికి సారథ్యం వహించిన ఘనత బాబూ జగ్జీవన్ రామ్‌దే నని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని అన్నారు. గుంటూరు చంద్రమౌళి నగర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో అత్యంత వెనుకబడిన రాష్ట్రమైన బీహార్‌లో అట్టడుగు కులంలో పుట్టి దేశ ఉప ప్రధాని పదవి వరకు ఎదిగిన ఏకైక దళిత నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. ఆయన **మిగతా 2వ పేజీలో**





## బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన జగ్జీవన్‌రామ్

- రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు
- వైయస్సార్సీపి ఆధ్వర్యంలో ఘనంగా బాబూజీ జయంతి వేడుకలు

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్**

స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారతదేశ తొలి ఉపప్రధానిగా విశేషమైన సేవలందించి, ఆయన చేపట్టిన ప్రతి శాఖలోనూ సమర్థవంతంగా పనిచేసి, నిరంతరం బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జగజ్జీవన్ రామ్ సేవలు నిరుపమానమని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ సిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏఎంసి చైర్మన్ బాబురావు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్ లు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా వైఎస్సార్సీపీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం డప్పులతో పాదయాత్రగా అమరావతి బస్టాండ్ **మిగతా 2వ పేజీలో**

# పెమ్మసాని నేతృత్వంలో టీడీపీలో చేరిన తాడిశెట్టి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పిలుపునకు స్పందిస్తూ డా. పెమ్మసాని తన రాజకీయ చతురతను ప్రారంభించారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో టీడీపీ అమ్ములపొదిలో మరిన్ని అస్త్రాలను చేరుస్తున్నారు. ఎన్నికలు అతి సమీపంలో ఉన్న నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వానికి షాక్ పలు పార్టీల నాయకులు టీడీపీలో చేరేట్టుగా చక్రం తిప్పుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా వైసిపికి చెందిన ప్రముఖ బిసి నాయకుడు, గుంటూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ మోహన్, తన అనుచరులు 2 వేల మంది గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారి నేతృత్వంలో టిడిపిలో శుక్రవారం చేరారు. గుంటూరు నుంచి ఉండవల్లి వరకు నాయకులు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. వారందరికీ యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ బీసీలను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకున్న పార్టీ తెలుగుదేశం. ఎన్టీఆర్ స్ఫూర్తితో



చంద్రబాబునాయుడు బీసీలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేసి ఉపకులాల వారీగా సాయం అందజేశారు. ఆదరణ పథకం కింద రూ.962 కోట్లతో నాణ్యమైన పనిముట్లు అందజేశాం. జయహో బీసీ కార్యక్రమం ద్వారా బీసీలకు ప్రత్యేక హామీలు ఇచ్చాం. 50ఏళ్ల నిండిన బీసీ సోదరులకు పెన్షన్, పెళ్లికానుక ద్వారా రూ.లక్ష సాయం, ఉపకులాల వారీగా కార్పోరేషన్లు ఏర్పాటుచేసి నిధులు కేటాయిస్తాం. మాజీ ఎమ్మెల్యే తాడిశెట్టి వెంకట్రావు సోదరుడైన మురళి టుబాకో బోర్డు వైస్ చైర్మన్ గా, టిటిడి సలహా మండలి సభ్యుడిగా, గుంటూరు జిల్లా ధార్మిక మండలి చైర్మన్ గా వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ సందర్భంగా తాడిశెట్టి

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నారా లోకేష్**
**గుంటూరు నుంచి 2 వేల మందితో భారీ ర్యాలీ, ఉండవల్లిలో చేరికలు**

మురళి మాట్లాడుతూ... టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిని గెలిపించేందుకు అందరం కష్టపడి పనిచేస్తాం. వైసీపీకి, జగన్ కి బుద్ధి చెప్పాలంటే వారిని సింగిల్ డిజిట్ కే పరిమితం చేయాలి. అరాచకం సృష్టించి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. వారి కుట్రలను ఎదుర్కొనేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం. ప్రతి ఒక్కరు సైనికుడిలా కూటమి విజయానికి కృషిచేస్తామని మురళి అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ టిడిపి ఇన్చార్జి కోవెలమూడి నాని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గళ్లా మాధవి, గుంటూరు తూర్పు టిడిపి అభ్యర్థి నసీర్ అహమ్మద్, ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, గుంటూరు పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, జోన్-3 మీడియా కో ఆర్డినేటర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల తనిఖీల్లో రూ.5.02లక్షలు నగదు స్వాధీనం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన తనిఖీలలో తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.50,300/-ల నగదు , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఒక కారు, 28 టీ షర్టులు విలువ రూ.5,02,800 లను సీజ్ చేయడం జరిగింది. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో ఏప్రిల్ 5 వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ. 1,94,71,000/- ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేయటం జరిగింది.

## మహిళలకు పెద్దపీట వేసింది తెలుగుదేశం పార్టీ : గల్లా మాధవి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మహిళలకు పెద్దపీట వేసింది అన్న ఎన్ టి ఆర్ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం 21వ డివిజన్ లో రెల్లి సామాజికవర్గానికి చెందిన అనేకమంది 50కుటుంబాలు తెలుగుదేశం పార్టీతీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ గళ్ళ మాధవి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.మహిళల సాధికారత కోసం కృషి చేసి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసినది.శ్రీ నారా చంద్రబాబు నాయుడు అని,అదేమాదిరిగా నేడు బాబు సూపర్ సిక్స్ మహాశక్తి ద్వారా అనేకమంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపే బృహత్తర కార్యక్రమానికి చంద్రబాబు కంకణం కట్టుకున్నారని, మహిళలము అందరూ ఏకమై మన ప్రతి ఓటు సైకిల్ గుర్తు పై వేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకోవాలని మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న మస్తాన్ వలి, కసుకుర్తి హనుమంత రావు, సింహాద్రి కనకాచారి,సువార్త, సరస్వతి, సత్య, నాగ లక్ష్మి, రాణి, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు

## నరసరావుపేటలో ఎగిరే జండా ఏది..!

(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుత ఎన్నికల్లో పోటీలో ఉన్నారు. ఈయనపై ఎటువంటి ఆరోపణలు లేవని చెప్పాలి. అధికారం చేపట్టలేదు కాబట్టి అవినీతి చేసే అవకాశం లేదని స్థానికుల అభిప్రాయం. అధికార పార్టీ తనపై దాదాపు 22 కేసులు పెట్టారని ఆయన బహిర్గతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాజకీయ పార్టీలు, వివిధ టీవీ ఛానళ్ళు, యూట్యూబ్ ఛానల్, చిన్న పెద్ద దినపత్రికలు ఎవరికి తోచిన సర్వేలు వారు చేస్తున్నారు. ఏదో ఒక పార్టీకి అనుకూలంగా సర్వే ఫలితాలను వెల్లడిస్తున్నారు. కానీ నియోజకవర్గంలో ఓటర్లు ఏ పార్టీని గెలిపించాలి, ఏ అభ్యర్థిని ఎమ్మెల్యేగా ఎంపిక చేయాలి అని నియోజకవర్గ ఓటర్లు ఎప్పుడో నిర్ణయించారు. ఇక రానున్న ఎలక్షన్ జరగటం ఫలితాలు వెల్లడించటం అనేది జస్ట్ ఫార్మాలిటీ. 2019 ఎన్నికలలో పార్టీల వారీగా పోలైన ఓట్ల శాతం పరిశీలిస్తే వైసీపీకి 49.5 శాతం, టీడీపీ కి 39.5 శాతం ,జనసేన కు 7 శాతం , ఇతరులకు 4 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇవి ఆయా పార్టీలకి వైసిపి ప్రభంజనంలో కూడా పోలైన ఓట్లు కాబట్టి ఇంతకన్నా తగ్గే అవకాశం ఉండదు.

**-పార్టీ బలహీనతలు**

రాజకీయ పార్టీ బలహీనతలను ఒకసారి పరిశీలిస్తే వైసీపీ ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగులు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సెక్టార్ లో పనిచేస్తున్న కార్మికులు అసంతృప్తితో ఉన్నారని చెప్పవచ్చు. వీళ్ళు దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది ఉండవచ్చు అని అంచనా. వీళ్ళ నుంచి ఒక 8 శాతం ఓట్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పడే అవకాశం ఉంది. ఈ పరిణామాలు వల్ల వైసీపీ బలం 51.5 శాతం నుంచి 43.5 శాతానికి పడిపోయే అవకాశం ఉంది. ఆ 8 శాతం ఓట్లు ప్రత్యామ్నాయంగా టిడిపి, జనసేన కూటమికి పడితే 52.5 శాతానికి పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

**-నరసరావుపేట నియోజకవర్గంలో**

నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో దాదాపుగా మొత్తం 2,38,000 మంది ఓటర్లు ఉన్నారు. అందులో ముస్లింలు 34,000 మంది. కమ్మ 30,000 మంది. రెడ్డి 28,000 మంది . వడ్డెర 24,000 మంది. నాయుడు 25,000 మంది. వైశ్య 16,000 మంది. యస్.సి., యస్.టి కలిపి 35,000 మంది. యాదవులు 12,000 మంది. బ్రాహ్మణులు 5,000 మంది . ఇతర కులాల వారు 29,000 మంది ఉన్నారు. 2019 ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గంలో వైసీపీ తరపున డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పోటీ చేశారు. ఈయనకు 55.15 శాతం ఓట్లు వచ్చాయి. తెలుగుదేశం పార్టీ తరపున డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పోటీ చేశారు. ఈయనకు 37.52శాతం ఓట్లు వచ్చాయి. జనసేన పార్టీ తరపున సయ్యద్ జిలాని పోటీ చేశారు. ఈయనకు 4.7 ఎనిమిది శాతం ఓట్లు పోలయ్యాయి. ఈ ఎలక్షన్లో రాష్ట్రంలో జగన్ ప్రవాహం వల్ల అత్యధికంగా వైసీపీ అభ్యర్థులకు ఓట్లు వచ్చాయి. 2024 ఎన్నికల్లో పై విధంగా నరసరావుపేట నియోజకవర్గాన్ని సమీక్ష చేస్తే జనసేన టిడిపికి 2019 ఎన్నికల్లో వచ్చిన ఓట్లు 42.3శాతం. పై విధంగా ప్రతికూల, అనుకూల పరిస్థితుల కారణంగా వైసీపీకి ఎనిమిది శాతం ఓట్లు తగ్గి, టిడిపి జనసేన లకు ఎనిమిది శాతం ఓట్లు పెరిగితే నియోజకవర్గంలో ఏ పార్టీ జెండా ఎగరనుందో స్పష్టంగా అర్థం అవుతుంది.

# రంజాన్ మాసం ప్రపంచ శాంతికి మార్గదర్శక : ధూళిపాళ్ల నరేంద్ర

పెదకాకాని మేజర్ న్యూస్ : రంజాన్ మాసం ప్రపంచ శాంతికి మార్గదర్శకమని పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెదకాకానిలో పాతూరు గ్రామం నందు మూడు మసీదుల పరిధిలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబయ్య ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎంతో భక్తి నిష్టలతో ఉపవాసం ఉండి ప్రపంచ శాంతి కొరకు అల్లాను ప్రార్థించాలని ఆయన ముస్లింలను కోరారు. టిడిపి హయాంలోనే ముస్లింలకు సరైన గుర్తింపు



సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. దుల్హన్ పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రిజర్వేషన్ ద్వారా విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. రంజాన్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ సంతోషాలతో జరుపుకోవాలని తలంపుతో చంద్రబాబు నాయుడు రంజాన్ తోఫా పేరుతో పండుగ సరుకులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కొండే యులు బాబు రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ మోసిన్ మైనార్టీ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళి బీసీ నాయకులు దర్శి భాస్కరరావు మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ షేక్ అబ్దుల్ అజీజ్ షేక్ సుభాని షేక్ ఇస్మాయిల్ షేక్ మజార్ షేక్ బాబు గ్రామంలోని ముస్లిమ్స్ సోదరులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హరిత విప్లవ సారధి జగ్జీవన్‌రామ్

(మొదటి పేజీ తరువాయి)

జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. జవహార్‌లాల్ నెహ్రూ మంత్రి వర్గంలో తపాలా శాఖ, రైల్వే శాఖ, వ్యవసాయ శాఖ, రక్షణ శాఖ మంత్రిగా దేశానికి విశేషమైన సేవలందించారని గుర్తుచేశారు. ఆయన వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే దేశంలో హరిత విప్లవానికి నాంది పలికారన్నారు. ఆయన హయాంలోనే దేశంలో ఎఫ్‌సీఐ, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారు. వందేళ్ళ కిందటే సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు.

**గుంటూరుతో బాబూజీకి విడదీయరాని బంధం**

బాబూ జగ్జీవన్ రామ్‌కు గుంటూరుతో విడదీయరాని బంధం ఉందని, 1977 మార్చిలో గుంటూరులో జరిగిన బాబూ జగ్జీవన్ రామ్ బహిరంగ సభకు లక్షలాది మంది ప్రజలు విచ్చేశారని గుర్తుచేశారు. బాబూజీ మంచి వక్త అని, ఆయనకు ఆంధ్రా యూనివర్సిటీ డాక్టరేట్ ఇచ్చి తెలుగుజాతి రుణం తీర్చుకుందని మంత్రి రజిని తెలిపారు.

**అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్**

సమావేశంలో శాసనమండలి విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అని, అంబేద్కర్ సూచించిన మార్గంలో నడిచి ఆచరణలో దళితులకు రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేశారని వివరించారు. దేశంలో దళితులకు అంబేద్కర్, జగ్జీవన్‌లు ఇద్దరూ రెండు కళ్ళ వంటి వారని తెలిపారు. పొన్నూరు ఎమ్మెల్యే, గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య మాట్లాడుతూ 33 ఏళ్ల కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా చేసిన ఏకైక దళిత నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని, దళిత జాతి ఆణిముత్యాల్లో ఆయన ఒకరని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో నాలుగు దశాబ్దాల పాటు అవిరళ కృషి చేసిన బాబూ జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడని, ఆయన దళిత జాతికే కాకుండా దేశానికి విశేష సేవలందించారని కొనియాడారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జిలు, ఆయా డివిజన్ల పార్టీ అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, పలు ప్రభుత్వ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ విభాగం నాయకులు పాల్గొన్నారు.

**జగ్జీవన్‌రామ్ బాటలో జగనన్న**

అంతకుముందు పట్టాభిపురంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మంత్రి విడదల రజిని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమెతోపాటు స్థానిక ఎమ్మెల్యే మద్దాలి గిరి, ఎంపీ అభ్యర్థి కిలారు రోశయ్య ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్.. ఇద్దరూ దళితులకు బంగారు భవిష్యత్తు అందేలా కృషి చేసిన మహనీయులు అని కొనియాడారు. వారి బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నడుస్తున్నారని తెలిపారు. జగనన్న దళితులకు రాజ్యాధికారం కల్పించేందుకు కృషి చేస్తుంటే పెత్తందారీ వర్గాలన్నీ అడ్డుపడుతున్నాయని దుయ్యబట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన జగ్జీవన్‌రామ్

(మొదటి పేజీ తరువాయి)

సెంటర్లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు తరలివెళ్ళారు. అక్కడ మహనీయుడు బాబూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ గ్రామాల్లో గతంతో పోల్చుకుంటే దళిత సామాజిక వర్గాల్లో ఐక్యత మెరుగుపడిందన్నారు. ఆశించిన స్థాయిలో అభివృద్ధి కూడా జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి అన్నారు. విద్య, ఆర్థిక , రాజకీయ రంగాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని దళిత వర్గాలను ప్రోత్సహించారని గుర్తు చేశారు. నియామక పదవుల్లో అత్యధిక భాగం బలహీన వర్గాలకే కేటాయించారని వివరించారు. జగ్జీవన్ స్ఫూర్తి తో నేటి యువత పనిచేయాలని సూచించారు. అనంతరం పెండెం బాబూరావు, చిలకా జైపాల్‌లు నియోజకవర్గంలో అంబటి ఆధ్వర్యంలో దళిత సామాజిక వర్గాలకు ఇచ్చిన అవకాశాలను గురించి వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ , దళిత సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ, మండల, నియోజకవర్గ నేతలు, వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

# టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



మంగళగిరి టౌన్.మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంసర్త, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దళిత సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు గొప్పవని గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను మంగళగిరి పట్టణ, రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ దగ్గర ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి టీడీపీ, జనసేన, ఎమ్మార్పీఎస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అంతకు ముందు ఎమ్మెస్సెస్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షు లు మైనర్ బాబు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వశాఖలు చేపట్టి అన్ని రంగాల్లో తనదైన పాత్రను పోషించి దేశ పురోభివృ ద్ధికి పునాదులు వేశారని కొనియా డారు. దళితులు, బీసీలు, అణచివే తకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరం తరం పోరాటాలు, కార్మిక ఉద్య మాలను నడిపారని తెలిపారు. జీవిత పర్యంతం పేదలు, పీడితవర్గాల సంక్షేమం, హకుల సాధన కోసం పనిచేసిన బాబూ జగజ్జీవ న్‌రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే 'బాబూజీ'గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో దళితులు అంటరానితనానికి గురి అవుతున్నారని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో 188 మంది దళితులు హత్యలకి గురయ్యారని.. 6వేల మంది మీద కేసులు పెట్టారని మండిపడ్డారు. దళితులని చంపిన ఎమ్మెల్సీని పక్కన పెట్టుకొని సీఎం తిరుగుతున్నారన్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో దళితులు అంతా ఏకమై వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే జగ్జీవన్ రామ్‌కు మనము ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయశేఖర్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, రూరల్ మండల అధ్యక్షులు తోట పార్థసారథి, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజ కవర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ళ చిరంజీవి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఈపూరి పెద్దబ్బాయి, వెలగపాటి విలియం, గాదె పిచ్చిరెడ్డి, మున్నంగి శివశేషయ్య, ఎడ్లూరి కోటేశ్వరరావు, నూతక్కి మోహన్ రావు, ఏసుపోగు శ్యామల, మల్లెల నాగయ్య, షేక్ హుస్సే న్, కొనగంటి చిన్నారావు, విన్నకోట శ్రీనివాసరావు, కొమ్మా సుకుమార్, రుద్రు కోటేశ్వరరావు, కుర్రా బ్రహ్మం, కట్టెపోగు కిషోర్ కుమార్, ఆవల కిరణ్, మండె పూడి వీరయ్య, తోట రామారావు, తాడిబోయిన మహేష్, షేక్ హుస్సేన్ (కొత్తపేట), వేమూరి శ్రావణ్, చాట్ల జాన్ బాబు, రావూరి సుధీర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మోటార్ వైరు తగిలి కరెంటు షాక్ తో వ్యక్తి మృతి



విజయపురిసౌత్ మేజర్ న్యూస్: మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామం లో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందాడు వివరాల్లోకి వెళ్ళగా తెలగ కులానికి చెందిన శీలం శ్రీను 50సం' తండ్రి మట్టయ్య, రోజుకు లాగానే ఈరోజు ఉదయం బహిర్భూమికి రైట్ కెనాల్ ప్రక్కన ఉన్న మరసకుంట వద్దకు వెళ్లగా పొలానికి నీటికి పెట్టే మోటారు వైర్ చేతికి తగిలి కరెంట్ షాక్ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఘటనా స్థలానికి వెలిగా విగత జీవి గా పడి ఉన్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# వైఎస్సార్సీపీలో చేరిన జనసేన టిడిపి కార్యకర్తలు



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల గ్రామంలో పలు కాలనీలకు చెందిన 50 కుటుంబాలు గురువారం రాత్రి టీడీపీ, జనసేన నుంచి సీఎం జగనన్నకు అండగా వైఎస్సార్ సీపీలోకి రాగ వారికి ప్రభుత్వ విప్ పీఆర్కే కండువ లు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సామాజిక న్యాయం చేసిన ఒకే ఒక్క సీఎం జగన్ మాత్రమేనన్నారు. సామాన్య ప్రజలను చట్ట సభలలోకి తీసుకువచ్చిన ఘనత మన జగనన్నకే దక్కిందన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందచేస్తూ వారి జీవితాలలో వెలుగులు తీసుకువచ్చిన సీఎం జగనన్న అన్నారు.

# కూరగాయల మార్కెట్ సంఘ అధ్యక్షునిగా "సుంకర"



వినుకొండ మేజర్ న్యూస్: వినుకొండ నియోజకవర్గం కూరగాయల మార్కెట్ వర్తక సంఘం నూతన అధ్యక్షులుగా సుంకర శ్రీనివాసరావు ఏకగ్రీవంగా 500 మంది సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. శుక్రవారం ఎన్ఎస్పీ కాలనీ నందు గల మార్కెట్ ఆవరణలో కమిటీని దుశ్శాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేకును సుంకర శ్రీనివాసరావు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తుమ్మలగూడ నన్నేసా సెక్రటరీ ఉప్పు కృష్ణ జాయింట్ సెక్రెటరీ దేవిశెట్టి తిరుపతిరావు వాటర్ సీతారామయ్య మరియు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సుంకర నాగేశ్వరరావు కటారి వెంకటనారాయణ సుంకర మల్లయ్య అడపాల రాములు షేక్ అహ్మద్ వలి సింగంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మపూడి గ్రామంలో ప్రచారాన్ని ప్రారంభించిన మురుగుడు లావణ్య



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామంలో శుక్రవారం సాయంత్రం మంగళగిరి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య ప్రచారాన్ని ప్రారంభించారు గడపగడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రచారం చేశారు .ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటు వైసిపి అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య. మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి. శాసన మండల సభ్యులు మురుగుడు హనుమంతరావు మాజీ శాసన సభ్యురాలు కాండ్రు కమల మండల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ వేత్త బాబూ జగజ్జీవన్ రామ్



నరసరావుపేట మేజర్ న్యూస్ : బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నరసరావుపేట వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త. రాజకీయవేత్త అని అన్నారు. బీహార్ రాష్ట్రం భోజ్ పూరీ జిల్లా చంద్వ గ్రామం లో ఆయన జన్మించారు అని వెనుకబడిన వర్గాల నుంచి పైకి వచ్చిన నాయకుడని అన్నారు. బాబూజీ గా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళ పాటు కార్మిక శాఖ ,రక్షణ శాఖ ,వ్యవసాయ శాఖ,రైల్వే శాఖ లాంటి వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే మాత్రమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడం లో ఆయన అతను పాత్ర పోషించారన్నరు. రాజకీయాల్లో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొని వచ్చారన్నారు.

# మహోదయం పుస్తకావిష్కరణ



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ శుక్రవారం శతాధిక గ్రంథ కర్త డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ రచించిన మహోదయం చారిత్రక నవల ఆవిష్కరణ సభ జరిగింది. సభకు ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీమంత్రి వడ్డే శోభనాదీశ్వరరావు పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభలో రచయిత ఆచార్య ముదిగొండ శివప్రసాద్, భారతీయం గొట్టిపాటి సత్యవాణి, బొల్లేపల్లి సత్యనారాయణ, పారిశ్రామిక వేత్తలు చల్లా రాజేంద్రప్రసాద్, సామినేని కోటేశ్వరరావు, ముసులూరు రామకృష్ణప్రసాద్, సాహితీవేత్త డాక్టర్ బీరం సుందరరావు, ఆలయ కమిటి కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నవలా రచయిత ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు.

# గ్రామాల్లో విస్తృత పర్యటన



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట మండల పరిధిలోని దొండపాడు, పెదరెడ్డి పాలెం, ఇస్సపాలెం గ్రామాల్లో ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణ దేవరాయలు , చదలవాడ అరవింద్ బాబు పర్యటించారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి నాయకులు, కార్యకర్తలు వద్దకు నేరుగా వెళ్లి కలిశారు. నరసరావుపేట గడ్డ మీద తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసే సమయం ఆసన్నమైందని ప్రతీ ఒక్కరూ ఎన్నికలకు సన్నద్ధం కావాలన్నారు. అన్ని వర్గాల వారిని, ఎదుటి పార్టీలను కలుపుకుని వెళ్లి నప్పుడే మంచి విజయం సాధించగలగమని సూచించారు. రోజుకి రెండు గంటలు పని కట్టు కుని గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తే మనం అధికారంలోకి వచ్చాక చేసే సంక్షేమం, అభివృద్ధి జనాల్లోకి బలంగా వెళుతుందని, అప్పుడే మన మీద నమ్మకం కలుగుతుంది అని.. మనం మెజారిటీ విజయం సాధించగలమని ఉత్తేజాన్ని నింపారు. ప్రజల సంక్షేమానికే అధిక ప్రాధాన్యత ఇస్తామని, గ్రామాల్లో నెరవేర్చాల్సిన అభివృద్ధిని నేరవేర్చుతామని, ప్రజలు గట్టిగా అడిగి సాధించుకోవాల్సిన అవసరం కూడా ఉందని చెప్పారు.

# ప్రజ్ఞాచారికి మద్రాస్ యూనివర్సిటీ సత్కారం




తెనాలి,మేజర్ న్యూస్: శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది సందర్భంగా ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన మద్రాసు విశ్వ విద్యాలయం కవి సమ్మేళనం నిర్వహించింది. ఈ కవి సమ్మేళనం లో తెనాలి మండలము కొలకలూరుకు చెందిన సాహితీ రత్న నూతక్కి పూర్ణప్రజ్ఞాచారి పాల్గొని తెలుగు ఘనత శీర్షిక పేరుతో పద్య పఠనం చేశారు. కవి సమ్మేళనంలో పద్య పఠనం అనంతరం ప్రజ్ఞాచారిని ముఖ్య అతిథి ప్రముఖ సినీ గేయ రచయిత భువన చంద్ర మద్రాసు విశ్వ విద్యాల యం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ విస్తాలి సంకరరావు,డాక్టర్ పాండు రంగకాళియప్ప డాక్టర్ నిడమర్తి వసుంధరా దేవి తదితర సాహితీ ప్రముఖులు పూర్ణ ప్రజ్ఞాచారిని ప్రశంసా పత్రం శాలువాతో ఘనం గా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాచారి మాట్లాడుతు మద్రాస్ విశ్వ విద్యాలయం నిర్వహించిన కవి సమ్మేళనం లో పాల్గొనటం మరచి పోలేని సంఘటనగా గుర్తుంది పోతుందని మద్రాస్ విశ్వ విద్యాలయం వారు కవి సమ్మేళనం నకు ఆహ్వానించటం గర్వంగా ఉందన్నారు.

## పెన్షన్ అందక జరిగిన మరణాలకు బాధ్యత టిడిపిదే



నరసరావుపేట మేజర్ న్యూస్ : పెన్షన్ ఆలస్యం వల్ల జరిగిన మరణాలకు పూర్తి బాధ్యత చంద్రబాబు నాయుడు దేనని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ వృద్ధులకు, వికలాంగులకు సకాలంలో పెన్షన్ అందకుండా చేసిన పాపం చంద్రబాబు దేనని అన్నారు. టీడీపీ హయం లో ఇచ్చిన పెన్షన్ రూ.1,000 మాత్రమేనని వైసిపి ప్రభుత్వం హయాంలో రూ. 3,000 పెన్షన్ ఇచ్చామని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ వల్ల ప్రజా పథకాలు అందరికీ అందుబాటులో ఉంటు న్నాయన్నారు. వాలంటీర్ వ్యవస్థ ఒక్క రోజు లేకపోతే పరిస్థితి ఇలా ఉంది అంటే రానున్న ఎన్నికల్లో వైసిపి ఓడిపోతే పరిస్థితి ఎలా ఉండబోతుందో అర్థం చేసుకోవాలన్నారు..

## సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు




తుళ్లూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామిని శ్రీనివాసరావు పేర్కొన్నారు శుక్రవారం రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం కేంద్రం టిడిపి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల యువత అధ్యక్షుడు మూల్పూరి నరేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఏర్పడిన సభకు దామినేని శ్రీనివాసరావు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దనేకుల వెంకట సుబ్బారావు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం పేద ప్రజలను రాష్ట్రాన్ని ఏ విధంగా మోసం చేసిందో దోచుకుందో నాయకులు వివరించారు. అమరావతి పెన్షన్ అమరావతి రైతుల ను మోసం చేయడం ఇసుక మాఫియా లాంటి ఎన్నో అక్రమాలకు వైసిపి పాల్పడిందని విమర్శించారు అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలకు మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు సీనియర్ నాయకులు కాటా అప్పారావు మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు కొమ్మినేని నాని, నెలకుదుటి చందు, మండలంలోని వివిధ స్థాయి సీనియర్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దాడి సంఘటనపై కేసు నమోదు

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు నగరాల్లోని బార్ అండ్ రెస్టారెంట్ లో మణికంఠ స్వామి అనే యువకుని పై దాడికి పాల్పడిన నలుగురు వ్యక్తులపై శుక్రవారం నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. స్వల్ప వివాదం నేపథ్యంలో చిల్లర కిషోర్, విజయ్ కృష్ణ, రమేష్, వెంకటేష్ లు దాడికి పాల్పడ్డారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

## మంటలార్పిన ఫైరింజన్



రెంటచింతల మేజర్ న్యూస్ : సకాలంలో మాచర్ల ఫైర్ ఇంజన్ సిబ్బంది రెంటచింతల ఆంజనేయస్వామి మాన్యానికి చేరుకుని మండుతున్న ఎరువు దిబ్బలను నీళ్లతో ఆర్పడంతో పెను ప్రమాదం సంభవించింది. శుక్రవారం సాయంత్రం 11 ఎరువులు దిబ్బలు తగలబడడం, పక్కనే వరిగడ్డి వాము లుండడంతో ఫైర్ ఇంజన్ అధికారులు స్పందించారు. పొలానికి తోలే కాలిపోయిన ఎరువు దిబ్బల విలువ సుమారు రూ.1 లక్ష వరకు ఉంటుందని బాధితులు తెలిపారు.

## మున్నా రాంబాబుకు పరామర్శ



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: గత పది రోజుల నుంచి అనా రోగ్యంతో బాధప డుతున్న తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబును శుక్రవారం టిడిపి పల్నాడు జిల్లా ఉపా ధ్యక్షులు మేకల సాంబశివ రావు యాదవ్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మేకల సాంబశివరావు యాదవ్ మాట్లాడుతూ మున్నా రాంబాబుకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మున్నా రాంబాబు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. మున్నా రాంబాబుని కలిసిన వారిలో టిడిపి గురజాల నియజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు కొమ్మనబోయన నాగరాజు యాదవ్, పిడుగురాళ్ళ టిడిపి మండల కన్వీనర్ గండికోట వేంకటేశ్వర్లు, అంజి యాదవ్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ముస్లిం సోదరుల సంక్షేమానికి కృషి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో ముస్లిం సోదరుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ తరఫున కృషి చేస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళ మాధవి పేర్కొన్నారు. గుజ్జనగుండ్ల లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు గళ్ళ మాధవి హాజరయ్యి కఠిన ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరీమనులకు మాధవి భోజనం ను వడ్డించారు. ఈ కార్యక్రమంలో రుస్తుం బాబు, సింగంసెట్టి వీరయ్య,గార్డెన్ శ్రీకాంత్, వల్లం శెట్టి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ప్రపంచ శాంతికి మార్గదర్శకం



పెదకాకాని మేజర్ న్యూస్: రంజాన్ మాసం ప్రపంచ శాంతికి మార్గదర్శకమని పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెదకాకానిలో పాతూరు గ్రామం నందు మూడు మసీదుల పరిధిలో ఉపవా సం ఉన్న ముస్లిం సోదరులకు తెలుగు దేశం పార్టీ నాయకులు సాంబయ్య ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించా రు. ఎంతో భక్తి నిష్ఠలతో ఉపవాసం ఉండి ప్రపంచ శాంతి కొరకు అల్లాను ప్రార్థించాలని ఆయన ముస్లింలను కోరారు. టిడిపి హయాంలోనే ముస్లింలకు సరైన గుర్తింపు సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. దుల్హన్ పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వం లో రిజర్వేషన్ ద్వారా విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. రంజాన్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ సంతోషాలతో జరుపుకోవాలని తలంపుతో చంద్రబాబు నాయుడు రంజాన్ తోఫా పేరుతో పండుగ సరుకులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన వాటి నుండి ముస్లింలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను పక్కన పెట్టడమే కాకుండా వారిపై నిరంతరం దాడులు చేస్తుందని ఆరోపించారు. సంక్షేమ ఫలాలు అందాలంటే టిడిపి అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రణం మార్కొండేయులు బాబు రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ మోహిన్ మైనార్టీ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళి బీసీ నాయకులు దర్శి భాస్కరరావు మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ షేక్ అబ్దుల్ అజీజ్ షేక్ సుభాని షేక్ ఇస్మాయిల్ షేక్ మజార్ షేక్ బాబు గ్రామంలోని ముస్లిమ్స్ సోదరులు,తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ చేస్తున్న రాజకీయాలు శవ రాజకీయాలు - మన్నవ మోహనకృష్ణ



గుంటూరు, మేజర్ న్యూస్: పింఛన్లపై ముఖ్యమంత్రి జగన్ రాజకీయం చేస్తూ వృద్ధుల వికలాంగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహనకృష్ణ శుక్రవారం సాయంత్రం పత్రికా ప్రకటన ముఖంగా విమర్శలు గుప్పించారు. శవ రాజకీయాలు చేయ డం జగన్ కు అలవాటుగా మారిందని పింఛన్ల పై వైసిపి కుట్ర రాజకీయాలు చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి ఓడిపోతాడని తెలుసుకొని పింఛన్ల వ్యవహారా న్ని రాజకీయంగా వాడుకుంటూ వృద్ధులను చంపి ఆ నేరాన్ని తెలుగుదేశం పార్టీపై వేయాలని సీఎం జగన్ కుట్రపన్నారు. పెన్షన్ డబ్బులు లబ్దిదారులకు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని ఏప్రిల్ 2వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా పెన్షన్లు సచివాలయాలకే వచ్చి తీసుకోవాలని తిరిగి ఆదేశాలు జారీ చేయడం వెనుక భారీ కుట్ర దాగుందన్నారు. వైసీపీ శవ రాజకీయాలకు సిఎస్ జవహర్ ధనుంజయ రెడ్డి శశిభూషన్లో సహకారం అందించారని మండిపడ్డారు. మే 13న జగన్ రెడ్డి పాపాలు పండే రోజుని ఆ రోజుతో రాష్ట్రానికి పట్టిన పీడ వదిలి పోతుందన్నారు. చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు వృద్ధులకు 4వేల రూపాయల పింఛన్ ఇంటి వద్దకే అందిస్తారని మన్నవ మోహనకృష్ణ హామీ ఇచ్చారు.

# విఐటి -ఏపి విశ్వవిద్యాలయంలో ఇన్నోవేషన్ మరియు సస్టైనబుల్ బిజినెస్ ప్రాక్టీసెస్ ఇన్ డిజిటల్




తుళ్లూరు మేజర్ న్యూస్ : విఐటి -ఏపి విశ్వవిద్యాలయంలోని, విఐటి -ఏపి స్కూల్ ఆఫ్ బిజినెస్ మరియు న్యూకాజిల్ విశ్వవిద్యాలయం (ఆస్ట్రేలియా) మరియు ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ బెటర్ ఫ్యూచర్ (ఆస్ట్రేలియా) సంయుక్త సహకారంతో ఇన్నోవేషన్ మరియు సస్టైనబుల్ బిజినెస్ ప్రాక్టీసెస్ ఇన్ డిజిటల్ ఎరా అనే అంశంతో రెండు రోజుల అంతర్జాతీయ సదస్స శుక్రవారం ప్రారంభమయ్యింది. ఈ సదస్సులో నేటి డిజిటల్ యుగంలో ఇన్నోవేషన్ మరియు సుస్థిరత లక్ష్యాలపై కీలక ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, సాంకేతిక సెషన్ మరియు ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహిస్తారు. వ్యాపార వృద్ధి మరియు పర్యావరణ సారథ్యం రెండింటినీ ప్రోత్సహించే అత్యాధునిక వ్యూహాలు, సాంకేతికతలు మరియు ఆదర్శప్రాయమైన పద్ధతులను అన్వేషించడానికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుంది. సృజనాత్మకత, ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత యొక్క ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులలో అవగాహన పెంచడమే ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యంఈ సదస్సుకు హాజరైన అతిథులకు, విద్యార్థులు, డాక్టర్ అరుణ్క ుమార్ శివకుమార్ (డీన్ ఇన్‌చార్జి, విఐటి-ఏపి స్కూల్ అఫ్ బిజినెస్) స్వాగతం పలికారు మరియు ఈ అంతర్జాతీయ సదస్సులో 9 టెక్నికల్ సెషన్‌లలో మొత్తం 109 పేపర్లు సమర్పించబడ్డాయని తెలియచేసారు. డాక్టర్ సుహైల్ అహ్మద్ భట్ ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. విఐటి-ఏపి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ వి కోటా రెడ్డి మాట్లాడుతూ అనేక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు మరియు పరిశ్రమలతో చేసు కున్న ఎంఒయులు విశ్వవిద్యాలయానికి తలామణ ికమని ప్రశంసించారు. విశ్వవిద్యాలయం లోని ఇన్నోవేషన్ మరియు ఇంక్యు బేషన్ సెంటర్ ద్వారా విధ్యార్థులలోని యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్స హించేందుకు నిధులను కూడా అందచేస్తున్నామని ఈ సౌకర్యాలను విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలోని ప్రతి విద్యార్థి ఉపయో గించుకోవాలని కోరారు. 2023 సంవత్సరంలో 1050 కంటే ఎక్కువ పరిశోధనాత్మక ప్రచురణల మరియు 500 కంటే ఎక్కువ పేటెంట్‌లను దాఖలు చేసిన ఘనత విఐటి-ఏపి విశ్వవిద్యాలయం సాధించిందని తెలియచేసారు. విఐటి-ఏపి విశ్వవి ద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముది గంటి మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో అవలంబించాల్సిన స్థిరమైన విధానాల గురించి వివరించారు. పాలసీ మరియు రిస్క్ మేనేజ్‌మెంట్‌తో కూడిన ఆవిష్కరణల స్థిరత్వాన్ని నిర్ధేశించటానికి ఈ సదస్సు ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిథి పాప్స్ ముప్పా (డిజైన్ రిక్రూటింగ్, జెపి మోర్గాన్ చేజ్, యూఎస్ఏ) మాట్లాడుతూ ప్రస్తుత వ్యాపార రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పుల గురించి సదస్సులో పాల్గొన్నవారికి అవగాహన కల్పించారు. నేటి అభివృద్ధి చెందుతున్న డిజిటల్ యుగంలో వ్యాపారాలు అభివృద్ధి చెందడానికి సృజనాత్మక ఆవిష్కరణలు మరియు స్థిరత్వం అనివార్యంగా మారాయని ఆయన అభిప్రాయపడ్డారు. అటువంటి సహకార ప్రయత్నాలను ప్రోత్సహించడం సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కోవడంలో మరియు సానుకూల మార్పును తీసుకురావడంలో అంతర్జాతీయ సహకారం యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు. గౌరవ అతిథి డాక్టర్ మార్డీ చియా (అసోసియేట్ ప్రొఫెసర్, న్యూకాజిల్ బిజినెస్ స్కూల్, ఆస్ట్రేలియా) మాట్లాడుతూ ఆర్థిక వ్యాపార నమూనాలలో సుస్థిరత గురించి ప్రసంగించారు మరియు ప్రస్తుత యుగంలో ఫిన్‌టెక్ మరియు డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర ధూళీ (డీన్-రీసెర్చ్, విఐటి -ఏపీ విశ్వవిద్యాలయం ) జయశ్రీ గోపాల్ (న్యూ కాజిల్ యూనివర్సిటీ), డాక్టర్ సీతాలక్ష్మి, డాక్టర్ మొహమ్మద్. అబ్దుల్ ముఖీత్ మాజ్ మరియు వివిధ విశ్వవిద్యాలయకు చెందిన ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రామ్ సేవలో చిరస్మరణీయం




పెదకాకాని మేజర్ న్యూస్ : భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని భవాని మహిళా మండలి ట్రస్ట్ చైర్మన్ పాములపాటి పద్మావతి పేర్కొన్నారు శుక్రవారం మండల కేంద్రమైన పెదకాకానిలోని భవాని మహిళా మండలి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా మహిళా మండలి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణలో తర్ఫీదు పొందిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ పాములపాటి పద్మావతి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ జీవితం భావితరాలకు ఆదర్శనీయమని ఆమె అన్నారు భారతదేశానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని ఆమె అన్నారు పేద కుటుంబంలో జన్మించి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన బాబు జగ్జీవన్ రావు జీవితం క్రమశిక్షణతో కూడు కున్నదని ఆమె అన్నారు మహిళా అభ్యుదయానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను ఆమె కొనియాడారు రాజకీయాలలో ఉన్నతమైన నైతిక విలువలు పాటించిన వ్యక్తిగా బాబు జగ్జీవన్ రామ్ నిలిచిపోతారని ఆమె అన్నారు కార్యక్రమంలో సిపిఐ నాయకులు పుప్పాల సత్యనారా యణ భవాని మహిళా మండలి ట్రస్ట్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు

# వైసీపీ పార్టీకి సేవ చేస్తే... అన్యాయం చేశారు

## నడికుడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తగుళ్ల పెద్ద పిచ్చయ్య





గురజాల, మేజర్ న్యూస్ : గత 15 సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన మాకే పార్టీ అన్యాయం చేసిందని నడికుడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తగుళ్ల పెద్ద పిచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మండలలోని తేలుకుట్ల గ్రామంలో శుక్రవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తేలుకుట్ల గ్రామంలో 30 సంవత్సరాలుగా తాను నాలుగు ఎకరాల 40 సెంట్ల భూమిలో వ్యవసాయం చేస్తున్నామని, అప్పట్లో రాజశేఖర్ రెడ్డి ఎవరు సేద్యం వారు చేసుకుంటున్న వారికి పట్టాలు తీసుకోవచ్చు అని చెప్పడంతో గురజాల ఎమ్మార్వో గారి దగ్గరికి పట్టాల కోసం వెళ్తే అసలు నీ పేరు మీదే ఆ భూమి లేదని వేరే వారి పేరు మీద ఉందని చెప్పడంతో గురజాల ఎమ్మెల్యే మహేష్ రెడ్డి దగ్గరికి వెళ్లి తమ పొలం పట్టాలి ఇప్పించాలని కోరితే....ఎమ్మెల్యే ఎమ్మార్వోకి చెప్పిన ఎమ్మెల్యే మాట కూడా.. ఎమ్మార్వో లెక్క చేయలేదని....ఎమ్మెల్యే మాట లెక్కచేయని ఎమ్మెల్యే మనకి అవసరమా...? అని అయన ప్రశ్నించారు. పార్టీ అధికారంలో ఉన్న తమ పొలం పట్టనే తమకు ఇప్పించలేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండటం ఇష్టం లేక తన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవికి, పార్టీకి రాజీనామా చేస్తే కొందరు తనను బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరికి గురజాల మండలానికి చెందిన ఒక నాయకుడు డబ్బు ఇస్తే అధికారులు పనిచేస్తారని చెప్తే రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో 20వేల రూపాయలు, తహసిల్దార్ దానియాలకు 20 వేల రూపాయలు ఇచ్చానని తెలిపారు. తన పట్టా తనకి ఇవ్వాలని కోరుతూ సంబంధిత పత్రాలతో ఉన్నతాధికారి ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు స్ఫూర్తిదాయకం



రెంటచింతల మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. రెంటచింతల లోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్క రించుకొని శుక్రవారం వ బాబూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. పేద కుటుంబంలో జన్మించిన జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆహార సంక్షోభాన్ని నివారించడంలో ఆయన పనితీరు అద్వితీయమన్నారు. ఈ కార్యక్ర మంలో మామిడి రవి,, జ్ఞానయ్య, మామిడి సామేలు, శ్యామ్,థామస్, మరియాదాస్, జకరయ్య,బాలయేసు, ఎలీషా, గొంటు సుమంత్ రెడ్డి,చపారపు అబ్బిరెడ్డి,ములి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, దండే శివయ్య ,సిద్దయ్య, అప్పయ్య, మద్రి రాజ్ కుమార్ మాజీ ఎంపిటిసి. మహిళా అధ్యక్షురాలు లక్ష్మి పాల్గొన్నారు.

# నిందితులను ఎఫ్ఐఆర్‌లో చేర్చకపోతే డీఎస్పీ ఆఫీస్ ముట్టడిస్తాం



తెనాలి,మేజర్ న్యూస్: వేమూరి బాలరాజుపై దాడి చేసిన నిందితులను,వారికి సంబంధించిన వ్యక్తులును డిఎస్పీ గృహానికి పిలచి మంతనాలు చేయడం దుర్మార్గమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ మండిపడ్డారు. దాడికి గురైన కొల్లిపర మండలం మున్నంగి గ్రామస్థుడు వేమూరి బాలరాజును తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ తో,కత్తులతో దాడి చేస్తే సెక్షన్ 324 ఎలా నమోదు చేస్తారన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయకపోవడంలో పోలీసుల పాత్ర కీలకంగా ఉందని చేయకపోగా ముద్దాయిలను,వారికి సంబంధించిన వ్యక్తులను డిఎస్పీ గృహానికి పిలిచి మంతనాలు చేయడం బాధాకరమన్నారు. దాడిలో రెడ్ల కులానికి చెందిన ఆరగ అరుంధతిరెడ్డి, మల్లిఖార్జునరెడ్డిలకు ఎస్ఐ రవీంద్రరెడ్డి కొమ్ము కాస్తున్నారన్నారు. మల్లిఖార్జునరెడ్డి, అంజిరెడ్డి,అరుంధతిరెడ్డి,రామ్ భూపాల్ రెడ్లపై హత్యప్రయత్నం, అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని లేదంటే డిఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆర్టికల్ 226,311 కాజ్ టు సబ్ క్లాజ్ బి ప్రకారం ఏపి ఎన్నికల కమీషన్ కి,ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానానికి డిఎస్పీ, సిఐ, ఎస్ఐ పై పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట మున్నంగి గ్రామ సంఘ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# టీడీపీ ని వీడి వైసిపిలో చేరికలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల మండలం అచ్చమ్మకుంట గ్రామానికి చెందిన 25 కుటుంబాల వారు టిడిపి పార్టీనీ వీడి శుక్రవారం వైసీపీలో చేరారు. ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జూలకంటి సతీమణి ఇంటింటి ప్రచారం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభా బ్రహ్మారెడ్డి శుక్రవారం మాచర్ల పట్టణంలోని 22, 23 వ వార్డులలో ఇంటింటి ప్రచారం చేపట్టి, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి బ్రహ్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వైసీపీలోకి వలసలు



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం తుంగపాడు గ్రామంలోని 15 కుటుంబాలు వైసీపీ పార్టీలో చేరారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి సంక్షేమం అంటే ఏంటో చూసామని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులకు మాత్రమే న్యాయం జరిగిందని అన్నారు. కనీసం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో పార్టీ కార్యకర్తలకు కూడా న్యాయం జరగలేదని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి పార్టీని వీడి వైసీపీ కి వచ్చిన కార్యకర్తలకు భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు .

## ఘనంగా బాబు జగజ్జీవన్ రావు జన్మదిన వేడుకలు



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో స్థానిక పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో .ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ గుండాల ఆనంద్ మాదిగ. పల్నాడు జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ. మాదిగ మహిళా సమైక్య పల్నాడు జిల్లా కో కన్వీనర్ పెనుమల అరుణ మాదిగ. నరసరావుపేట నియోజకవర్గ కన్వీనర్ రావినూతల కోటేశ్వరరావు మాదిగ. రొంపచర్ల మండల కన్వీనర్ తాళ్లూరు దేవదానం మాదిగ. పట్టణ కన్వీనర్ నందిగం సాగర్ మాదిగ. పట్టణ కో కన్వీనర్ మిట్ట మహేష్ మాదిగ. పట్టణ నాయకులు కుందా రాజా మాదిగ. గుండాల నాయుడు మాదిగ. వేల్పుల జాన్సన్ మాదిగ. పాల్గొన్నారు.

# బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన జగజీవన్ రామ్

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారతదేశ తొలి ఉపప్రధానిగా విశేషమైన సేవలందించి, ఆయన చేపట్టిన ప్రతి శాఖలోనూ సమర్థవంతంగా పనిచేసి, నిరంతరం బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జగ్జీవన్ రామ్ సేవలు నిరుపమానమని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ సిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏఎంసి చైర్మన్ బాబురావు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్ లు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా వైఎస్సార్సీపీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డప్పులతో పాదయాత్రగా అమరావతి బస్టాండ్ సెంటర్లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు తరలివెళ్ళారు. అక్కడ బాబూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ... గ్రామాల్లో గతంతో పోల్చుకుంటే దళిత సామాజిక వర్గాల్లో ఐక్యత మెరుగుపడిందన్నారు. ఆశించిన స్థాయిలో అభివృద్ధి కూడా జరిగిందన్నారు. విద్య, ఆర్థిక , రాజకీయ రంగాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని దళిత వర్గాలను ప్రోత్సహించారని గుర్తు చేశారు. నియామక పదవుల్లో అత్యధిక భాగం బలహీన వర్గాలకే కేటాయించారని వివరించారు. జగ్జీవన్ స్ఫూర్తి తో నేటి యువత పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ , దళిత సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ, మండల, నియోజకవర్గ నేతలు, వైయస్సార్సీపి అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

**రఘురాం నగర్ ప్రజా వేదిక నందు...**

సత్తెనపల్లి పట్టణం, రఘురామ్ నగర్ ప్రజా వేదిక నందు జరిగిన స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడారు. తొలుత బాబుజి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా నియోజకవర్గం, పట్టణ, మండల, నాయకులు దళిత



మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీసీ సంఘాల ఆధ్వర్యంలో....**

బాబు జగజ్జీవన్ రామ్ 117వ జన్మదిన వేడుకలు సత్తెనపల్లి పట్టణంలోని అమరావతి బస్ స్టాప్ వద్ద బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించబడినది. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకుడు షేక్ చిన షరీఫ్ మాట్లాడుతూ.. దేశంలో పేరొందిన స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, ప్రముఖ రాజకీయవేత్త. బీహార్లోని అణగారిని వర్గాల నుంచి వచ్చిన బాబు జగజ్జీవన్ గారు భారత్ పార్లమెంట్లో 40 ఏళ్లపాటు పార్లమెంటు సభ్యునిగా కేంద్రంలో వివిధ కేంద్ర మంత్రి పదవులు నిర్వహించారు. దేశ ఉప ప్రధానిగా వ్యవహరించిన మహోన్నత వ్యక్తి బాబు జగజీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కంటు వెంకటరామయ్య, బాదుగున్నల కమలాకర్, పత్తిపాటి హరే కృష్ణ, పులహరి భానోజి, పిల్లాకతుపుల నాగేశ్వరరావు, పిల్లుట్ల ఆంజనేయులు, చావల వెంకటేశ్వర్లు, దుద్దిళ్ల జగన్నాథం, బడిగంచుల మస్తాన్ రావు, గుంటూరు గోవింద్ పాల్గొన్నారు.

**జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) ఆధ్వర్యంలో..**

ఒకవైపు దేశ స్వతంత్రం కోసం పోరాడుతూనే మరొక వైపు సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు బాబు జగ్జీవన్ రావు అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సత్తెనపల్లిలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన బాబు జగ్జీవన్ రావు 117 వ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. పార్లమెంటులో సుదీర్ఘంగా లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన జగ్జీవన్ రావు కార్మిక, వ్యవసాయ, రక్షణ, రైల్వే ఆయా మంత్రిత్వ శాఖలలో అనేక సంస్కరణలు తీసుకొనిరావడానికి కృషి చేశారని ఆయన కొనియాడారు.. నేటి యువ త, రాజకీయ నాయకులు ఇటువంటి మహనీ యుడిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన స్ఫూర్తితో జొన్నలగడ్డ విజయ్ కుమార్ అనే నేను సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని "కోటు" గుర్తు కే ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బొక్క భాస్కర్ రావ్, దుగ్గి విజయ్ కుమార్, షేక్. సైదా, కొరబండి రాబర్ట్, పెండెం రవి కుమార్, గోపి కృష్ణ, జెల్డి రమేష్, ఎం.దేవరాజ్, దాసరి వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

మాజీ కేంద్రమంత్రి వర్యులు శ్రీ బాబూ జగజ్జీవన్ రావు గారి 117వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అమరావతి బస్సు , పాయింట్లో ఉన్న బాబు జగజ్జివన్ రావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాబు జగజీవన్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక మంత్రి పదవులను నిర్వహించి, భారత రాజ్యాంగం నకు పొందు పరిచిన రిజర్వేషన్లను దళితులకు తూచా తప్పకుండా అమలు పరచడం ద్వారా అంబేద్కర్ ఆశయసాధన అయిన సమాజ సమ సమాజ స్థాపనకు కృషిచేసిన మహోన్నత మైన వ్యక్తి బాబు జగజీవన్ రావు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, పీసీసీ కార్యదర్శి, మాదంశెట్టి వేదాద్రి, ముప్పాళ్ళ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట ఆనంద, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గఫూర్, మంగళ పూరి శంకర్, సిద్దెల మోహన్రావు, జెట్టి శేఖర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు , జిల్లెల్ల పాల్ రాజ్ పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీ ప్రచారానికి బ్రాహ్మ రథం పడుతున్న ప్రజలు



పొన్నూరు మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ చేస్తున్న ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పొన్నూరు పట్టణంలోని 16, 17 వార్డులలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పొన్నూరు నియోజకవర్గ వైస్సార్సీపీ అభ్యర్థి అంబటి మురళీ కృష్ణ పాల్గొన్నారు. వార్డులోని ప్రజలు పూలమాలలు పూలవర్షం హారతుల తో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమ ంత్రిగా చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజేస్తూ తిరిగి ఆయన్ను ముఖ్యమంత్రిగా గెలిపి ంచేం దుకు ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ వారితో మమేకమై ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన రాష్ట్రంలో తిరిగి రావాలంటే వైయస్సార్ పార్టీ ను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యం వ్యవసాయ రంగా లలో పెను మార్పులు తీసుకురావడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని దగ్గర చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యారంగంలో నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను మెరుగుపరచడం తో పాటు ఇంగ్లీష్





విద్యను పేదలకు అందజేస్తూ కార్పొరేట్ దీటుగా పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారన్నారు. నారా చంద్రబాబునాయుడు హయాంలో పేద బడుగు బలహీన వర్గాలకు చేసింది ఏమీ లేదన్నారు. కులం మతం పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అందిం చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు. తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రతిష్టించేందుకు ప్రజలు నాగిన్ సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో.. మంచినీటి చలివేంద్రం ఏర్పాటు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఆర్యవైశ్య యువజన సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ... నాలుగు సంవ త్సరాలుగా మంచి నీరు, మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పట్ట ణంలోని గడియార స్తంభం సెంటర్లో మహాత్మా గాంధీ కాం ప్లెక్స్ ఎదురు మంచినీటి చలివేం ద్రాన్ని ఏర్పాటు చేశారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ మంచినీటి మరియు మజ్జిగ చలివేంద్రాన్ని ఎండాకాలం నిమి త్తం బాటసా రిలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తున్నందుకు స్థానికులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా చలివేంద్ర సంఘం అధ్యక్షులు సింగరి మధుసూదన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు చిల్లంచర్ల కళ్యాణ్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ అయినవోలు కోటేశ్వ రరావు, అవోపా అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు , మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవతి సుబ్బారావు, హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి కాశీ విశ్వనాథం, దేవరపల్లి రాఘవ,రెడ్డి సురేష్, భవిరిశెట్టి హరికృష్ణ, మట్టా ప్రదీప్, కటకం సాయి రమేష్, బవిరి శెట్టి సుబ్రమణ్యం, అన్నం వెంకటరమణ, చెక్క రవికుమార్, సాయి పాల్గొన్నారు.

# సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 116 వ జయంతిని పురస్కరించుకుని స్థానిక కలెక్టరేట్లోని విసి సమావేశ మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి శ్రీయుత జిల్లా కలెక్టర్ ఏం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సమతా వాది, సంఘసంస్కర్త అన్నారు. వీరు గొప్ప స్వాతంత్ర సమరయోధులు అన్నారు. అతిపిన్న వయసులోనే మంత్రి పదవిని అలంకరించారన్నారు. దాదాపు 40 ఏళ్లపాటు వివిధ కేంద్ర మంత్రి పదవులు నిర్వహించారన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేయడంలో కృషి చేశారన్నారు. రక్షణ మంత్రిగా సైనికులలో తాను ఒకడినై 15 రోజులపాటు పాకిస్తాన్ పై వారి భూభాగంలో భీకర పోరు చేసి విజయనందించారన్నారు. ఆయన ఆహార శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా పలు ఇతర క్యాబినెట్ హోదాలలో పనిచేసే పదవులకే వన్నెతెచ్చారన్నారు. భారతదేశానికి తొలి దళిత ఉప ప్రధానిగా ఎన్నికై ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. వారి అడుగుజాడలు నేటి యువతకు ఎంతో ఆదర్శప్రాయం అన్నారు. సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఆయన గొప్ప సామాజికవేత్త అన్నారు. సమాజంలో కులమత వై ష మ్యాలు తొలగేందుకు కృషి చేశారన్నారు. మనుషులంతా ఒక్కటే అని అన్నారు. భారతదేశ వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా, రవాణా శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా పనిచేసి అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో పెద్ది రోజా, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదన్ రావు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి వీరాచారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమ కుమారి, హార్టికల్చర్ ఉపసంచాలకులు రవీంద్ర రావు, లీగల్ సెల్ పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఏ ఎస్ డబ్ల్యూ ఓ చెంచులక్ష్మి, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ భవాని, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సోషల్ వెల్ఫేర్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్రావ్ 116వ (సమతా దినోత్సవం) జయింతి



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతలలోని స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడుతూ సామాజిక సమానత్వంకోసం, అణగారిని వర్గాల హక్కులకోసం అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ సామాజిక, విప్లవ యోధుడు బాబు జగజ్జీవన్రావ్, పాఠశాల లోనే అంటరాని తనాన్ని వివక్షను అనుభవించాడు. విద్యార్థి దశలోనే గాంధీజీ అహింసా మార్గానికి ఆకర్షితుడై 1930లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నాడు. 27 వయస్సులోనే శాసన మండలి సభ్యుడయ్యాడు. 57 ఏళ్ళపాటు పార్లమెంటులో పలు మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. ఉపప్ర ధానిగా సేవలు అందించారు. బ్రిటిష్ రైల్వే వ్యవస్థ ను ప్రక్షాళన చేశారు. భారతదేశం ఆహార, స్వయం ప్రతిపత్తి, సాధించేలాచేసి దేశాన్ని కరువు బారి నుండి కాపాడినాడు. 1970-74లో రక్షణ శాఖా మంత్రిగా పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశను విముక్తి చేసి, పాకిస్తాన్ సేనలు భేషరతుగా లొంగిపోయే లాచేశారు. దళితుల హక్కులను చట్ట రూపంలో అమలు చేయటానికి కృషిచేశారు. అవమానాలు, ఆటంకాలను, విజయాలుగా మలు చుకొన్నారు. ఆయన జన్మదినోత్స వాన్ని ప్రభుత్వం అధికారికం గా సమతా దినోత్సవంగా అరుపు తుంది. దేశంకోసం స్వాతంత్ర్య ఉద్య మంలో పాల్గొని సాంఘిక సమాన త్వంకోసం అణగారిన వర్గాల కోసం చివరి శ్వాస వరకు కృషి చేసిన జగజ్జీవన్రావ్ ను భారత రత్నతో భారతప్రభుత్వం గౌరవిం చాలి. ఈ కార్యక్రమంలో కేతావతు రంగనాయకులు, నారా యణపురం శ్రీనవాసరావు, యేచూరి ముక్తేశ్వరరా వు, గుర్రం మోహన్ రెడ్డి, పాల్వాయిగేటు శ్రీనివాసరెడ్డి, దేగల సంసోను, గోగినేని శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగజీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు



విజయపురిసౌత్ మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లోని స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరే మార్క్, బుర్రకథ కళాకారుడు వంకా యలపాటి రామ దాసు ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. విజయపురి సౌత్ గ్రామం పురవీధులలో డప్పు వాయిద్యాలతో ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ వద్దకు చేరుకొని బాబు జగజ్జివన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఊరే మార్కు మాటా ్లడుతూ అణగారిన వర్గాల అభ్యుదయానికి ఎంతో కృషి చేసిన భారత అమూల్య రత్న, స్వతంత్ర సమరయోధుడు, భారతదేశ మాజీ ప్రధాని అయినా బాబు జగజీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు చేయటం తమకు ఎంతో గర్వంగా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీర్నీడి నాగేశ్వరరావు, ఉరవకొండ ప్రసాదు, రొక్కల కోటయ్య, మామిడి సామ్యూల్, వంకాయలపాటి చిన్న కోటయ్య, సిద్దాల దానియేలు, అంకాల కోటయ్య, కిన్నెర నాగయ్య, కటికల రంగయ్య, మందాసామ్యులు పేదల శివ సంతోష్, తోడేటి నాని, నేలటూరి మోహన్, చింత ఇజ్రాయిల్, గోన రవితేజ ,మేస్త్రి కొండయ్య, పి. కుమార్, ఊరే మధు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన నల్లపాడు వాసులు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ బూర్ల రామాంజనేయులు, మరియు గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, కల్లూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో గుంటూరు రూరల్ మండలం నల్లపాడు డివిజన్లోని శ్రీనివాస కాలనీ బీసీ నాయకులు సుమారు 30 కుటుంబాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు వైసీపీని వీడి శుక్రవారం తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. జాయిన్ అయిన వారిలో ఓర్సు వేణుగోపాల్, వెంకట్, చేపూరి మణికంఠ, ఈర్ల హనుమంతురావు, చల్ల సురేష్, బత్తుల కోటి, తెల్లబాటి వెంకట కృష్ణ, తిరుపతి ఆంజనేయులు, ఆంద్ర శ్రీనివాస్, బత్తుల అర్జున రావులు వున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఏజెంట్స్ బత్తుల నాగరామయ్య, ఆర్సు పర్వతాలు పాల్గున్నారు.

# టీడీపీ కార్యాలయంలో



నరసరావుపేట మేజర్ న్యూస్ : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.టీడీపీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నరసరావుపేట టీడీపీ ఎంపీ,ఎమ్మెల్యే కూటమి అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ చదలవాడ అరవింద బాబు "బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసారు.అనంతరం ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ బాబు జగజ్జివన్ రామ్ను యువకుల ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా,కార్మిక శాఖ మంత్రిగా,న్యాయశాఖ మంత్రిగా,వ్యవసాయ శాఖ మంత్రిగా,తంతితపాల శాఖ మంత్రిగా,రైల్వే శాఖ మంత్రిగా అనేక మంత్రి పదవులు నిర్వహించి నిర్వహించిన పదవులకే వన్నెతెచ్చిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురజాల మండల ప్రింట్ మీడియా నూతన అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా



గురజాల, మేజర్ న్యూస్ : గురజాల మండల ప్రింట్ మీడియా నూతన అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాగుల్ మీరా ఎన్నిక పట్ల విలేకరులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులుగా కడియం వేదమని, కోశాధికారిగా జంపుల శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీగా ఆచంట కృష్ణకుమార్, సహాయ కార్యదర్శిగా యేచూరి మణిదీప్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బూసాని అలరాజు, దూదేకుల శ్రీను, తన్నేటి బుచ్చిబాబు, రెంటాల నాగేశ్వరావు, జూలూరి భాస్కర్, షేక్ జానీ ఉన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



గురజాల, మేజర్ న్యూస్ : భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి,మహానేత డాక్టర్ వైయస్సార్ చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ కేబీఎస్ ప్రగతి కోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు కర్రా ఇశ్రాయేలు, కోట చందు, పేరెల్లి పిచ్చయ్య, కిన్నెర శేఖర్, కర్రా నాని పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల మూల్యాంకన కేంద్రం తనిఖీ



నరసరావుపేట మేజర్ న్యూస్ : స్థానిక ప్రకాష్ నగర్ లో ఉన్న సెయింట్ ఆన్స్ పాఠశాలలో పదో తరగతి పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మూల్యాంకనకు సంబంధించి నిర్వహించిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యక్షంగా మూల్యాంకన ప్రక్రియను పర్యవేక్షించారు. సిబ్బందితో మాట్లాడి పరీక్షలు నిర్వహించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ వేణుగోపాల్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు వస్తేనే రాష్ట్రం బాగుంటుంది



రెంటచింతల మేజర్ న్యూస్ : ఐదు సంవత్సరాల పాలనలో అప్పుల్లో కూరుకు పోయిన వైసిపి ప్రభుత్వం చంద్రబాబు వస్తేనే రాష్ట్రం బాగుంటుందని మాచర్ల నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి జూలకంటి శోభారాణి బ్రహ్మారెడ్డి అన్నారు, మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక వెంకటేశ్వర స్వామి మాన్యం, ఆరోగ్య పురం లో బాబు షూరిటీ భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బాగంగా ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో ప్రవేశ పెట్టిన 6 పథకాలు గూర్చి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ యువత ఆడపడుచులకు మేలు జరిగే విధంగా పథకాలు టిడిపి మేనిఫెస్టో ప్రవేశ పెట్టారని తెలిపారు. నిరంతరం ప్రజల సమస్యల కోసం పని చేసే మనస్సున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. ఐదు సంవత్స రాలలో ప్రతిపక్ష నేత చంద్రబాబు వైసిపి ప్రభుత్వం చేస్తున్న ఆరాజక పాలనను ఎండ గటుతూ ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండే శివయ్య, దండే అంకమ్మ, ఓరుగంటి ఇన్నారెడ్డి, తన్నీరు అంజి, చవల చిన్ని యాదవ్, మరాసు శ్రీను , షేక్ బుజ్జి, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మర్రి రాజ్ కుమార్, గొంటు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ,ములి రాజారెడ్డి, కవిత, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ , సిద్దయ్య, దానయ్య, థామస్, బోయిన మల్లయ్య, అప్పయ్య, రాయపురెడ్డి, జోసఫ్ రెడ్డి, వై రమేష్, మొండెద్దు శౌరెడ్డి, జనసేన నాయకులు ఆవుల కోటేశ్వరరావు, జనసేన బిజెపి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



మాచర్ల, మేజర్ న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి మాచర్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మన దేశానికి ఎంతో సేవ చేశారని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని రాజకీయాలలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ వజ్రం నాయక్, పట్టణ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, పార్టీ నాయకులు యెనుమల కేశవరెడ్డి, పేరువాళ్ళ పుల్లయ్య, మాచర్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రభావవంతమైన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'ఆనాటి పరిస్థితుల్లో ఉన్న వ్యత్యాసాలు, అడ్డంకులను కూడా లెక్కచేయకుండా తన గలాన్ని బలంగా వినిపించిన నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా గుంటూరులోని స్థానిక పట్టాభిపురం, మార్కెట్ ఏరియాలోని ఆయన విగ్రహాలకు డాక్టర్ పెమ్మసాని, బూర్ల రామాంజనేయులు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రభావంతమైన నాయకుల్లో జగజ్జీవన్ రామ్ ఒకరని, ఆయన నాయకత్వ పటిమను స్ఫూర్తిగా తీసుకొని నాయకులు ఎదగాలని తెలిపారు. అప్పుడే దళిత సోదరులు గళం బలంగా వినపడుతుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం తూర్పు నియోజకవర్గ టిడిపి



అసెంబ్లీ అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ చేసిన అభివృద్ధి, సంక్షేమం మరవలేనిది అన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. మైనార్టీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ మాట్లాడుతూ జగజ్జీవన్ రావు చేసిన పోరాటాన్ని ఈ వైసీపీ ప్రభు త్వం ఒక సారి గుర్తు పెట్టుకోవాలన్నారు. చరిత్రలో దళితల హక్కుల్ని అవమానిం చిన నాయకులు ఎవరూ లేరని, తొలిసారి జగన్ ఆ ఘాతకానికి పాల్పడ్డారని తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజ నేయులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్ అమలు పరిచిన సంక్షేమాలు అందరికీ స్ఫూర్తిదాయకం అని చెప్పారు. అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ అన్నగారిన వర్గాల కోసం బాబు జగజీవన్ రావు చేసిన కృషి అనిర్వచనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సునీత తదితరులు పాల్గొన్నారు.

# 202 లీటర్ల హర్యానా మద్యం సీజ్ చేసిన సెబ్ అధికారులు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గుంటూరు జిల్లా సెబ్ అధికారులు అక్రమంగా దాచిన మద్యం నిల్వ లపై దృష్టి పెట్టారు. గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం వరగాని గ్రామం కు చెందిన నూనె ఏడుకొండలు ఇంట్లో దాచిన హర్యానా, ఢిల్లీ మద్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరినీ అరెస్ట్ చేశారు. అరెస్ట్ వివరాలను సెబ్ జిల్లా అధికారి వెంకటేశ్వరరావు జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. వరగాని గ్రామానికి చెందిన చుండూరు నాగ సురేష్, అదే గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ గుమ్మల్ల కోటేశ్వరరావు తో కలిసి మద్యం సీసాలను రహస్యంగా తెప్పిస్తాడు. ఆ సీసాలను గ్రామానికి చెందిన నూనె ఏడుకొండలు ఇంట్లో దాచిపెట్టి రహస్యంగా అమ్ముతూ ఉంటారు. వారికి గురజాల నాగరాజు సహకరిస్తూ ఉంటాడు. మద్యం నిల్వల గురించి తెలియడంతో సెబ్ సూపర్డెంట్ రంగారెడ్డి, ఏఈఎస్ కృష్ణ కిషోర్ రెడ్డి, పొన్నూరు సిఐ సుకన్య ఆధ్వర్యంలో దాడులు జరిపారు. మొత్తం వివిధ రకాల 269 మద్యం సీసాలు (201.75 లీటర్లు) స్వాధీనం చేసుకున్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. మొత్తం నలుగురిపై కేసు నమోదు చేయగా.. వారిలో చుండూరి నాగ సురేష్, గుమ్మల్ల కోటేశ్వరరావు లను అరెస్ట్ చేసినట్లు ఎం వెంకటేశ్వరరావు విలేకరులకు వివరించారు. కేసులో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ దూడి అభినందించారు.

# నేటి విద్యార్థులు భాష పై పట్టు సాధించలేని పరిస్థితి - ఫాదర్ చిన్నప్ప

మంగళగిరి,మేజర్ న్యూస్: ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులు తాము మాట్లాడే భాషపై పట్టు సాధించలేని పరిస్థితుల్లో ఉన్న మాట వాస్తవం అని మంగళగిరి డాన్ బోస్కో రెక్టార్ ఫాదర్ చిన్నప్ప అన్నారు.ఏపీ రాజధాని అమరావతి,ఎర్రబాలెం పరిధిలో గల డాన్ బోస్కో పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ థామస్ చిన్నప్ప 9వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం మంగళగిరి డాన్ బోస్కో ఆవరణలో "ది ప్రేమ్ నివాస్ అనాథ, వికలాంగుల అసోసియేషన్" నిర్వాహకులు, సభ్యులు గురువారం ఫాదర్ థామస్ వర్ధంతి కార్యమాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటిగా పాఠశాల ఆవరణలో గల ఫాదర్ థామస్ విగ్రహానికి రెక్టార్ ఫాదర్ చిన్నప్ప,పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ కె. యస్ జోసెఫ్ పలువురు పూర్వ విద్యార్థులు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఫాదర్ థామస్ స్థానికంగా అనాధ,వికలాంగులు మరియు నిరుపేదల కోసం ఆయన చేసిన ఎంతో విలువైన సేవలను పలువురు పూర్వ విద్యార్థులు,



ఫాదర్స్ కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న ఆ పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టరు ఈపూరి శేషగిరి చిన్నారి విద్యార్థులలో ప్రాథమిక విద్యా నైపుణ్యం మరింత మెరుగుపరుచుకునేలా పిల్లల కోసం ఒక ప్రత్యేక పుస్తకం రూపొందించగా 'చిన్నారి అక్షరసేద్యం' (వర్క్ బుక్ ఫర్ కిడ్స్)ప్రత్యేక పుస్తకం డాన్ బోస్కో ఫాదర్స్ ముఖ్య అతిథులు గా ఆవిష్కరించారు. ఈ పుస్తకం పాఠశాల విద్యను అభ్యసించే విద్యార్థులు అందరికి చాలా ఉపయోగకరమైన పుస్తకం అని,అలాగే ప్రాథమిక విద్యను అభ్యసించే విద్యార్థులకు మరింత ప్రత్యేక పుస్తకంగా ఉంటుంది అని డాక్టర్ ఈపూరి శేషగిరి అన్నారు. ఇటువంటి ప్రత్యేక పుస్తకం రూపొం దించి డాక్టర్ శేషగిరి చిన్నారులకు ఈ పుస్తకం అందించడాన్ని డాన్ బోస్కో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లు ఎస్.కె ఖయ్యూమ్ భాష,డాక్టర్ చెరుకూరి ఇజ్రాయెల్,డాక్టర్ బిరుదు రవిబాబు,డాక్టర్ కొండూరు రవితేజ,పచ్చల నాగరాజు,గుండాల వరప్రసాద్,కోన శ్రీను,మరియు అందే సాంబశివరావు,1993-94 బ్యాచ్ మిత్రులు అభినందించారు.ఈ కార్యక్రమం ఈపూరీస్ టి.వి-18 మీడియా భాగస్వామ్యం కాగా, రచయిత,సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.